# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త డీజీపీ సి.వి. ఆనంద్

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన హైదరాబాద్**
నగరంలోని ఐసీసీసీ (ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్)లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ను నూతన డీజీపీ సివి ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, సీఎం ను కలిసిన ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా రాష్ట్ర భద్రతా వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణ, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి కీలక అంశాలపై సీఎం, డీజీపీ మధ్య సవివరంగా చర్చ జరిగినట్లు తెలిసింది. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీస్ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం.డీజీపీ సి.వి. ఆనంద్ కూడా



రాష్ట్రంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి నేర నియంత్రణలో కొత్త ప్రమాణాలు సృష్టించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నగర పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వేళ సమన్వయం వంటి అంశాల్లో ఐసీసీసీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.ఈ భేటీతో రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు భద్రతపై నమ్మకం పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సీఎం, డీజీపీ మధ్య జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేలా నిలిచింది.

## ప్రతీ బంక్ ని తనిఖీ చేసి ఇందనపు నిల్వలను పరిశీలించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**భవిష్యత్ ప్రజాపాలన జనగామ:**
డీజిల్, పెట్రోల్ సరఫరా పైన అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రజలు ఆందోళన చెందవద్దని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కూమర్ ఝా అన్నారు.లి బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలో పెట్రోలు,డీజిల్ సరఫరాపై పెట్రోలియం సంస్థల ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో ఎనర్జీ కమిటీ సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పెట్రోలియం సంస్థలలో ఉన్న పెట్రోలు, డీజిల్ నిల్వల గురించిన వివరాలను అధికారులను, ఆయా సంస్థల ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్, పోలీస్, లీగల్ మెట్రాలాజి అధికారులు నిరంతరం ప్రతీ బంక్ ని తనిఖీ చేసి ఇందన నిల్వలను పరిశీలించాలని, జిల్లాలో పెట్రోలు, డీజిల్ కృతిమ కొరత సృష్టించకూడదని,బాటిళ్లు, క్యాన్లలో పోయడం ద్వారా వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, పెట్రోల్ బంకుల్లో క్యూలో ఉన్న వాహనదారులకు పెట్రోల్, డీజిల్ పోయాలని,ప్రజల అవసరాలకు అనుగుణంగా పెట్రోలియం సంస్థ ల ప్రతినిధులు కూడా ఏ రోజుకు ఆరోజు ఇండెంట్ ప్రకారంగా ఇందనం సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం,ఆర్డీవో లు గోపీరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,సివిల్ సప్లై డి ఏం హతీ రామ్,లీగల్ మెట్రాలాజి అధికారి ఝాన్సీ,జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున రావు,వివిధ సంక్షేమ శాఖల అధికారులు,పెట్రోలియం సంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.


# గోకారం గ్రామంలో ఘనంగా ఎల్లేటి అశోక్ వివాహ వేడుకలు

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** చారకొండ మండలంలోని గోకారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఎల్లేటి అశోక్ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బలరాం గౌడ్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే చారకొండ మండల ప్రధాన కార్యదర్శి జెసిపి వెంకటయ్య, మండల నాయకులు లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, మైనారిటీ అధ్యక్షుడు సత్తార్, మండల ట్రెజరర్ కుకుడాల శ్రీనివాస్, మండల నాయకులు లింగాచారి, భాదగోని సత్యం, చరణ్ తదితరులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈలాంటి శుభకార్యాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వధూవరులు సుఖశాంతులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందించారు.గ్రామంలో ఈ వివాహ



వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.

# నూతన జంటను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:**
పాలకుర్తి మండలం,ఈరవెన్ను గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమురవెల్లి సోమన్న కుమారుని వివాహ మహోత్సవం జనగామ పట్టణ కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో జరుగగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాఘవరావు,గ్రామపార్టీ అధ్యక్షుడు సోమన్న,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేందర్ రెడ్డి,పాలకుర్తి మాజీ సర్పంచ్ యకాంతరావు,తొర్రురు పిఏసీఎస్ మాజీ చైర్మన్ మైసిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొనె దామోదర్ రెడ్డి,అడ్లూరి రవీందర్ రావు,కుసా భాస్కర్,గ్రామ నాయకులు,పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో ప్రభుత్వ వైద్యుల సంఘం ఎన్నికలు విజయవంతం

**--అధ్యక్షుడిగా డా. రచ్చ రఘు ఘన విజయం**

**నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (౦+ +ణూ) గుర్తింపు పొందిన సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ ఎన్నికలను కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాదేవి , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషారాణి , రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా. నరహరి మార్గదర్శకత్వంలో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ రాజేష్ గౌడ్ సమర్థంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు వైద్య విధాన పరిషత్‌కు చెందిన వైద్యులు కలిపి మొత్తం 70 మంది ఓటర్లలో 60 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 2 ఓట్లు చెల్లనివిగా ప్రకటించబడ్డాయి.ఫలితాలు:డా. రచ్చ రఘు -- 31





ఓట్లుసమీప ప్రత్యర్థి -- 27 ఓట్లుఅధిక ఓట్లతో విజయం సాధించిన మాజీ సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ ఉ విభాగాధిపతి డా. రచ్చ రఘు , నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అధికారికంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ,"నాపై విశ్వాసం ఉంచి అత్యధిక ఓట్లతో గెలిపించిన ప్రతి సహచర వైద్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వ వైద్యుల హక్కులు, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తాను. జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ ఎన్నికలతో జిల్లాలో ప్రభుత్వ వైద్యుల ఐక్యత మరింత బలపడటంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి బలమైన వేదిక ఏర్పడిందని వైద్యులు అభిప్రాయపడ్డారు.

# చదువులో మేటి.. కరాటేలో సాటిలేని అక్షయ!

**- చదువులో టాప్, కరాటేలో కిక్ - దేవరకొండ అమ్మాయి అక్షయ డబుల్ ధమాకా**
**- ఆడపిల్లలు అబలలు కాదు: 10వ తరగతిలో 454 - మార్కులు, కరాటేలో పతకాలు సాధించిన అక్షయ**
**- కలం, కరాటే రెండూ ఆమె చేతిలోనే: దేవరకొండ విద్యార్థిని అక్షయ స్ఫూర్తి గాథ**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**
దేవరకొండ ఆడపిల్లలు అబలలు కాదని నిరూపిస్తోంది దేవరకొండకు చెందిన కొండపల్లి అక్షయ. స్థానిక (బాలికల) ఉన్నత పాఠశాలలో చదువుతున్న అక్షయ, ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 454 మార్కులు సాధించి సత్తా చాటింది.కేవలం చదువుకే పరిమితం కాకుండా, అక్షయ కరాటేలో ప్రత్యేక శిక్షణ పొంది జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక





పతకాలు కైవసం చేసుకుంది. ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న ఈ యుద్ధ విద్య తనలో క్రమశిక్షణను, పట్టుదలను పెంచిందని, అదే ఏకాగ్రత చదువులోనూ రాణించేలా చేసిందని అక్షయ తెలిపింది. అక్షయ సాధించిన ఈ డబుల్ సక్సెస్ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు కరాటే కోచ్ సిహెచ్.శ్రీను హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనుకునే విద్యార్థులకు అక్షయ ఒక స్ఫూర్తి అని వారు కొనియాడారు.

## శ్రీ వాన కొండయ్య లక్ష్మి నరసింహా స్వామి గుట్టపై జరుతున్న మైనింగ్ పనులను అడ్డుకోవాలి: సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్


**భవిష్యత్ ప్రజాపాలన జనగాం జిల్లా:**
దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామ పరిధిలో ఉన్న వానకొండయ్య శ్రీ లక్ష్మి నరసింహా స్వామి గుట్టపై జరుగుతున్న మైనింగ్ పనులను అడ్డుకోవాలని అఖిలపక్షం నాయకులకు పిలుపునిచ్చిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వానకొండయ్య శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుట్టపై మైనింగ్ పనులు నిర్వహిస్తున్న నిర్వాహకుడిని గ్రామస్తులు,నాయకులు అడ్డుకోగా అక్కడితో పనులను ఆపాడని,మళ్ళీ ఇప్పుడు మైనింగ్ నిర్వాహకుడు పనులను



మొదలుపెట్టాడని,అందుకు ఆయా పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఏకమై మైనింగ్ పనులను అడ్డుకోవాలని,దేవరుప్పుల మండలంలో ఇప్పటికే సహజ వనరులు కనుమరుగైతున్న విషయం అందరికీ తెలిసిందేనని,మరి ఆ సహజ వనరులను కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్క పౌరునికి ఉందని,మైనింగ్ పనులను అడ్డుకునేందుకు అఖిల పక్ష నాయకులందరూ కలిసి సమావేశం ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు.

# జనగామకు గర్వకారణం: పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన అక్షరసాయి

**జనగామ:** తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో జనగామ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతురాలు 'జీవిలికపల్లి అక్షరసాయి' అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. అక్షరసాయి సాధించిన ఈ ఘన విజయంతో జనగామ ప్రాంతం గర్విస్తోంది.?ప్రస్తుతం హైదరాబాద్‌లోని విజయరత్న హై స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న ఆమె, పది పరీక్షల్లో మొత్తం 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చింది. అన్ని సబ్జెక్టుల్లోనూ అత్యుత్తమమైన ఞా1 గ్రేడ్‌లు సాధించడం విశేషం. సబ్జెక్టుల వారీగా చూస్తే.. తెలుగు, హిందీ, గణితం సబ్జెక్టుల్లో పూర్తి 100 మార్కులు సాధించగా, సైన్స్‌లో 99, సోషల్‌లో 97 మార్కులు కైవసం చేసుకుంది.?కుటుంబంలో వెల్లివిరిసిన సంతోషం:
తమ కూతురు రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించడంపై



తల్లిదండ్రులు జీవిలికపల్లి రాంచందర్, కవిత తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. తమ బిడ్డ రాత్రింబవళ్లు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, ఈ విజయం తమ కుటుంబంలో పండుగ వాతావరణాన్ని నింపిందని వారు హర్షం వ్యక్తం చేశారు.?ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల వల్లే ఈ విజయం:కృషి, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అక్షరసాయి తన విజయం ద్వారా నిరూపించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "నా విజయానికి తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకమే ప్రధాన కారణం. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి, సమాజానికి ఉపయోగపడే ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే నా లక్ష్యం" అని పేర్కొంది.?అక్షరసాయి సాధించిన ఈ అపూర్వ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు జనగామ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఆమె మరెన్నో ఉన్నత అధిరోహించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.

# విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డీజీగా డీఎస్ చౌహన్

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి నూతన డైరెక్టర్ జనరల్ గా డి.ఎస్. చౌహన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన గిరిజన సేవా



సంఘం అధ్యక్షుడు సీతారాం నాయక్, హైకోర్టు న్యాయవాది కత్తి ప్రవీణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. విజిలెన్స్ విభాగం అవినీతి నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. డి.ఎస్. చౌహన్ మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనలో రాజీ లేకుండా పనిచేస్తూ పారదర్శక పాలనకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

## నూతనంగా ఎన్నికైన బాడీ వీడియో జర్నలిస్టుల సమస్యలపై కమిషనర్ ముకుందరెడ్డికి వినతి



**హైదరాబాద్** నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర వీడియో జర్నలిస్టు అసోసియేషన్ కమిటీ సభ్యులు మంగళవారం మాసబ్ ట్యాంక్‌లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో కమిషనర్ ముకుందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్రిడేషన్ కార్డుల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అసోసియేషన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ నందూరి హరీష్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ సన్నీ, జాయింట్ సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి, ట్రెజరర్ విజయ్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐ అండ్ పిఆర్ కమిషనర్ ముకుందరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర వీడియో జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ కి , ఎస్ బి ఐ బ్యాంకు వారికీ అవగాహన కార్యక్రమం..







**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రం లో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ కి , ఎస్ బి ఐ బ్యాంకు వారికీ అవగాహన కార్యక్రమం... నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా అడిసినల్ ఎస్పీ వెంకటేశ్వర్లు,పోక్సో ఆక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. భరోసా ఇంచార్జి బొ× వీణ జెండర్ బేస్డ్ వివక్షపై గురించి వివరించారు . లింగ సమానత్వం, మహిళల హక్కుల గురించి వివరించారు.భరోసా కో ఆర్డినేటర్ శ్రీలత పోక్సో అక్ట్ మరియు బ్యాడ్ టచ్ గురించి సేఫ్టీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్ట్రీట్ ఫుడ్ వేండర్స్ మరియు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ వారు భరోసా సిబ్బంది గాయత్రి, రాధిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


## ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు చేయూత




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
పదవ తరగతి మరియు ఇంటర్ మీడియాట్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో రామావత్ అశ్వినీ తండ్రి భాస్కర్ నాయక్ 477/600 మరియు ఇంటర్ మీడియాట్ లో వద్య సరిత గేమ్యా నాయక్ 955/1000 వారికి సేవలాల్ బంజారా యూత్ అసోసియేషన్ తరుపున చిన్న సన్మాన కార్యక్రమ మరియు 1016/- రూ చొప్పున బహుమానం ఇద్దరికీ ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఇలాంటి మార్కులు ఎన్నో సాధించాలని మన యూత్ తరుపున మరియు తండా పెద్దల తరుపున అభినందిస్తున్నాము ఈ కార్యక్రమంలో సింగరాజుపల్లితండా పెద్దలు మరియు యూత్ సభ్యులు ( సర్పంచ్ ) వద్య వాలిశ్రీను నాయక్ లాల్ సింగ్ నాయక్ బిక్షపతి నాయక్ దీప్లా నాయక్ శంకర్ నాయక్ చందర్ నాయక్ భాస్కర్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నారాయణ ఈఎం స్కూల్ శంకర్‌పల్లి విద్యార్థుల ఘన విజయం

**- పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**









**శంకర్‌పల్లి ఏప్రిల్ 7 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** శంకర్‌పల్లిలోని నారాయణ ఈఎం స్కూల్ విద్యార్థులు 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. విడుదలైన ఫలితాల్లో విద్యార్థిని మనస్విని 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించింది.విద్యార్థిని అక్షయ 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందగా, విద్యార్థి నిశాంత్ కూడా 581 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. అలాగే విద్యార్థి అనురూప్ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి నాలుగో స్థానం దక్కించుకున్నాడు.విద్యార్థుల ఈ విజయానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ వల్లికుమార్, ప్రిన్సిపాల్ దివ్య, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హెడ్ అనిల్, కోఆర్డినేటర్ కనకరాజు, డీన్ శ్రీకాంత్, కార్తీక్, వీపీఎస్ సనోవర్, భాగ్యలక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.శంకర్‌పల్లి ప్రాంతంలో నారాయణ ఈఎం స్కూల్ మరోసారి ఉత్తమ ఫలితాలతో తన ప్రత్యేకతను చాటుకుందని స్థానికులు ప్రశంసించారు.

# టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన శంకర్‌పల్లి మోడల్ స్కూల్

**- అత్యుత్తమ ఉత్తీర్ణత శాతంతో విద్యార్థుల ప్రతిభ వెల్లివిరింపు..**
**ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఆనందం**
**- 94 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు..**



**శంకర్ పల్లి ఏప్రిల్ 29 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శంకర్‌పల్లిలోని ప్రభుత్వ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. విద్యార్థిని కటిక అమూల్య 548/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా స్నేహప్రియ, రాజేశ్వరి 524/600 మార్కులతో సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ 93 మంది విద్యార్థులకు గాను 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాసవ్వని స్టూడెంట్స్ క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని, సప్లిమెంటరీకి మరింత సన్నద్ధమై పరీక్షలు రాసి, పాసవ్వాలని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవరకొండలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**
తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ మండలం ముదిగొండ గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. ఆర్. సుశీల మాట్లాడుతూ, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవడం, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, అవసరం మేరకే రసాయనాలు వినియోగించడం, పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయం పొందే మెళకువలను రైతులకు వివరించారు. వరి పరిశోధనా విభాగం శాస్త్రవేత్త డా. బి. లక్ష్మీ ప్రసన్న మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల గురించి తెలియజేస్తూ, సాగు నీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించాలని, సేంద్రీయ పద్ధతులు పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించాలని సూచించారు.వ్యవసాయాధికారి శ్రీ కె. రవి కుమార్ మాట్లాడుతూ, రైతులందరూ శాస్త్రవేత్తల సలహాలు పాటించి అధిక దిగుబడులు, ఆదాయం పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఉపసర్పంచ్ శ్రీ బి. రాములు, గన్య నాయక్ తండా సర్పంచ్ శ్రీ ఎన్. గోపాల్ నాయక్, కొర్ర తండా సర్పంచ్ శ్రీ ఆర్. రాజేందర్, గొట్టిముక్కల సర్పంచ్ శ్రీ వై. వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శ్రీ ఏ. లక్ష్మయ్య, పాక్స్ మాజీ డైరెక్టర్ శ్రీ ఎల్. వెంకట రెడ్డి, శ్రీ ఆర్. బాలాజీ, శ్రీ కె. వెంకట రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలను అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ఆనంద పరవశం...

**ఇంటింటికీ సర్కారు పథకాలతో ఊరువాడ సంబురం...**
**- నేనావత్ బాలు నాయక్**
**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**






పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం మార్కెట్ యార్డులో కళ్యాణ లక్ష్మీ మరియు షాది ముబారక్ ప్రభుత్వం నుండి మంజూరైన 94 మంది లబ్ధిదారులకు గాను 94 లక్షల పదివేల తొమ్మిది వందల నాలుగు రూపాయల విలువగల చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

చింతపల్లి 25చెక్కులకు గాను 2,502,900 రూపాయలు.
చందంపేట 29చెక్కులను గాను 2,903,364 రూపాయలు.
దేవరకొండ 16చెక్కులను గాను 1,601,856 రూపాయలు.
కొండమల్లేపల్లి 16 చెక్కులను గాను 1,601,856 రూపాయలు.
డిండి 09చెక్కులను గాను 901,044 రూపాయలు.అనంతరం దేవరకొండ మండలంలోని శేరిపల్లి హరిజనవాడ లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపారు.తాటికోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలూరు గిరి గౌడ్ గారి నూతన గృహప్రవేశ వేడుకల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎకరా 99 పైసలకు ఇవ్వడం మంచిదే

**అమరావతి, ఏప్రిల్ 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆహ్వానిస్తోంది. ఇప్పటికే పలు దిగ్గజ ఐటీ కంపెనీలతో పాటుగా భారీ పరిశ్రమలు ఏర్పా టు చేసేందుకు ఒప్పందాలు పూర్తయ్యాయి. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన కూడా పూర్తి చేశారు. త్వరలోనే మరికొన్ని కంపెనీలు కూడా శంకుస్థాపనకు సిద్ధమవుతున్నాయి. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల పెట్టేందుకు ముందుకు వచ్చిన కంపెనీలకు, పరిశ్రమలకు అతి తక్కువ ధరకే భూముల్ని అందించడంతో పాటుగా భారీగా ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. విశాఖపట్నంలో పలు ఐటీ కంపెనీలకు ఏపీ ప్రభుత్వం ఎకరా జస్ట్ 99 పైసలకే కేటాయించిన సంగతి తెలిసిందే. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయడం, పలు ఐటీ కంపెనీలకు ఎకరా 99 పైసలకే భూమిని కేటాయించడంపై మాజీ ఎంపీ విజయసా యిరెడ్డి స్పందించారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం స్వాగతించించాల్సిన



విషయమే అన్నారు విజయసాయిరెడ్డి. కానీ మంత్రి నారా లోకేష్ గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం తర్వాత ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి రాజకీయ ప్రసంగాల బదులు.. గూగుల్ నుంచి స్పష్టమైన కాలపరిమితితో యువతకు ఉపాధి కల్పించేలా రోడ్‌మ్యాప్ గురించి మాట్లాడి ఉంటే బావుండేది.. ఉపయో గంగా ఉండేదన్నారు విజయసాయిరెడ్డి. ప్రస్తుతం ఐటీ రంగంలో భారీ స్థాయిలో లే ఆఫ్స్ (ఉద్యోగుల తొలగింపు) అవుతున్నాయని ప్రస్తావించారు విజయసాయిరెడ్డి. కాబట్టి గూగుల్ ద్వారా ఎంతకాలంలో, ఏయే విభాగాల్లో, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో ఏపీ ప్రజలకు స్పష్టంగా భరోసో ఇస్తే బావుంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఐటీ కంపెనీల కోసం ఏపీ ప్రభుత్వం తక్కువ ధరలో ఎకరా 99 పైసల రాయితీతో భూములు ఇవ్వడంలో అభ్యంతరం లేదని.. కానీ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిరంతరం, భారీగా ఉపాధి కల్పనకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే ఈ రాయితీలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా ఇచ్చిపుచ్చుకునే విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి వైఎస్సార్‌సీపీకి గుడ్ బై చెప్పి రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాను ఏ పార్టీలో చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు.. అయితే కొద్దిరోజుల తర్వాత మీడియా రంగంలోకి వస్తానంటూ ట్వీట్ చేసి ట్విస్ట్ ఇచ్చారు. అయితే ఇటీవల తాను మళ్లీ రాజకీయాల్లోకి మళ్లీ రీ ఎంట్రీ ఇస్తానని ప్రకటించారు. అయితే విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పిన తర్వాత ఎక్స్ వేదికగా ఏపీ రాజకీయాలపై స్పందిస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపైనా తన అభిప్రాయాలను ట్వీట్ చేస్తున్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి, ఏప్రిల్ 29:** డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.'డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్రత్త!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ వీడియో కాల్స్ ద్వారా ప్రజలను



భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజ్ఞాత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీలు ఎప్పటికీ షేర్ చేయకండి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీ సులను సంప్రదించండి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. స్మార్ట్‌గా ఉండ ండి, సురక్షితంగా ఉండండి. ఒక్క క్లిక్ మీ భవిష్యత్తును మార్చొచ్చు. జాగ్రత్తగా ఆలోచిం చండి' అని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

# టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన లోకేశ్



**అమరావతి, ఏప్రిల్ 29:**
తెలుగుదేశం పార్టీలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేశ్‌ను పలువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోని తన ఛాంబర్‌లో లోకేశ్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు నడిపించాలని నేతలు ఆకాంక్షించారు. అంతకుముందు.. ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేశ్ సమక్షంలో కేక్ కట్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలకు లోకేశ్ కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాంధ్రకు తీపికబురు చెప్పిన కేంద్రం.. జూన్ 1న ముహూర్తం ఫిక్స్, కీలక ప్రకటన

**అమరావతి, ఏప్రిల్ 29:** ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు కేంద్రం నుంచి తీపికబురు అందింది. ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కల నెరవేరడానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా శుభవార్త చెప్పారు. జూన్ 1 నుంచి అధికారికంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్‌ను అమల్లోకి తీసుకురాబో తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే రైల్వే జోన్‌కు సంబంధించి కీలక అధికారుల నియామకాల ప్రక్రియ పూర్తి చేశారు. మరికొందరు అధికారుల్ని నియమించాల్సి ఉంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో పనిచేసేందుకు ఇతర డివిజన్ల నుంచి ఆప్షన్‌లు కోరగా దాదాపు 3వేలమంది వరకు ఆసక్తి వ్యక్తం చేశారు. విశాఖ జీఎం కార్యాలయంలో పనిచేయడానికి 1200మంది సిబ్బంది అవసరం. జోన్ మొత్తానికి కలిపి 17వేలమంది వరకు సిబ్బంది




చేయనున్నారు. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని ప్రకటించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరికొన్ని ప్రతిపాదనల్ని తెరపైకి తీసుకొచ్చారు. విశాఖ కేంద్రంగా ఉన్న ఈ కొత్త జోన్‌లో రాష్ట్ర పరిధిలోని మరికొన్ని సెక్షన్లు విలీనం చేయాలని రైల్వేమంత్రిని కోరారు. ఏపీ పరిధిలో ఉన్నఅరకు–కొత్తవలస, కర్నూలు–డోన్ సెక్షన్‌లను దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేయాలని కోరారు.. అయితే ఈ ప్రతిపాదనల్ని పరిశీలిస్తామని అశ్వినీ వైష్ణవ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటుపై హామీ ఇచ్చారు. 2019 ఫిబ్రవరిలో జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.. ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైల్వే జోన్‌పై కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. 2025 జనవరిలో డీపీఆర్‌కు ఆమోదం తెలపగా.. ఆ వెంటనే ప్రధాని మోదీ చేతుల మీదుగా విశాఖపట్నంలో రైల్వే జోన్ కార్యాలయం కోసం శంకుస్థాపన చేశారు. అయితే గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతో అధికారిక కార్యకలాపాలు అమల్లోకి రాలేదు.. రైల్వే జోన్ జూన్ 1 నుంచి అమల్లోకి వస్తుందని అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడంతో ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను రాష్ట్రమంతా ఉండేలా దాదాపు 3వేల కిలోమీటర్లతో పరిధిని గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ జోన్ పరిధిలో రన్నింగ్ ట్రాక్ 5,037 కిలోమీటర్లు వరకు ఉందని చెబుతున్నారు. ఇటీవల దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖ డివిజన్ పరిధిలోకి ఖుర్దా డివిజన్‌లో ఉన్న . శ్రీకాకుళం జిల్లాలోని పలాస–ఇచ్ఛాపురం సెక్షన్‌ను మార్చారు. అయితే కొత్తవలస–కిరండూల్ (కేకే)లైన్‌లో అరకు సెక్షన్ వరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి మార్చాలనే డిమాండ్ వినిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రైల్వేమంత్రితో అంశంపై చర్చించారు.. మరి అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# ఏపీలో సరికొత్తగా 'గ్రీన్ షాపులు'.. పాత వస్తువులు తీసుకొచ్చిస్తే సరుకులు ఉచితం

**అమరావతి, ఏప్రిల్ 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో 100% చెత్త రహితంగా మార్చడం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర దినోత్సవంగా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛత కోసం తాజాగా మరో వినూత్న ఆలోచన చేసింది. రాష్ట్రంలో కొత్తగా గ్రీన్ షాపుల్ని ప్రారంభించింది.. ఈ షాపుల్లో పాడైన ప్లాస్టిక్, ఐరన్, అల్యూమినియం వంటి పలు వస్తువులు, పేపర్లు, పుస్తకాలను ప్రజల నుంచి కొనుగోలు చేస్తారు. వాటి బదులు ఆ నిత్యావసర వస్తువుల్ని అందజేస్తారు. ముందుగా ఈ నెల 25న తిరుపతి జిల్లా చెర్లోపల్లిలో ఈ గ్రీన్ షాపును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అలాగే కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలో ఏకంగా 15 షాపులు ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వం గ్రీన్ షాపుల్ని దశలవారీగా అన్ని జిల్లాల్లోనూ ఏర్పాటు చేయనుంది.. ఈ షాపుల్లో సేకరించే వస్తువుల్ని రీసైక్లింగ్ కోసం పంపిస్తుంది. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ షాపుల్లో పాడైన వస్తువుల




కొనుగోళ్ల కోసం ప్రభుత్వం కూడా సాయం చేస్తోంది. తిరుపతి జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీన్‌షాపునకు రూ. 25వేలు అందజేశారు.. అలాగే పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఓ షాపును కేటాయించారు. కృష్ణా జిల్లాల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ షాపును ఇప్పటికే కిరాణా వ్యాపారం చేస్తున్న వారికి అప్పగించారు. రాబోయే రోజుల్లో గ్రీన్ షాపుల్ని నిర్వహించేవారిని ప్రోత్సాహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రీన్ షాపుల నిర్వాహకులు పది కిలోల కంటే ఎక్కువ పాడైన వస్తువులు ఉంటే ప్రజల ఇళ్లకు వెళ్లి సేకరిస్తారు. స్థానిక ప్రజల కోస ఓ మొబైల్ నంబర్ కేటాయిస్తారు.. కాల్ చేసి చెబితే ఇంటికి వచ్చి సేకరిస్తారు. ప్రజలు షాపుకు తీసుకొచ్చి ఇచ్చే వస్తువులపై వాటి విలువ ఆధారంగా టోకెన్లు అందిస్తారు. నెలకు ఓసారి మొత్తం లెక్కించి నిత్యావసరాలు అందజేస్తారు. షాపుల్లో సేకరించే పాడైన వస్తువుల ధరల్ని ఫిక్స్ చేశారు. ఐరన్ కేజీ రూ. 25, పేపర్లు కిలో రూ. 20, పుస్తకాలు రూ. 10, అట్ట పెట్టెలు రూ. 10, ప్లాస్టిక్ బాటిళు రూ. 25, గాజు బాటిళ్లు ఒక్కోటి రూ. 3, స్టీల్ వస్తువులు రూ. 45, అల్యూమినియం రూ. 150 లెక్కన సేకరిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభఉత్వం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 620 స్వచ్ఛ రథాలను నిర్వహిస్తోంది. 2025లో గుంటూరు జిల్లాలో ఈ స్వచ్ఛ రథాలను ప్రారంభించగా.. రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తుందని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,380 టన్నుల ప్లాస్టిక్, ఐరన్, ఇతర వస్తువులను సేకరించారు.. దీని విలువ రూ. 5.40 కోట్లు ఉంటుందని చెబుతున్నారు. స్వచ్ఛ రథాలు అందుబాటులో లేని చోట్ల ఈ గ్రీన్ షాపుల్ని ప్రారంభిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జనాలు పాడైన వస్తువులు రోడ్లపై పడేస్తున్నారు.. కొన్నిచోట్ల నిప్పు పెడుతున్నారు. దీంతో పర్యావరణంపై ప్రభావం చూపుతోంది.. కాలుష్యం పెరిగింది. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే పాడైన వస్తువులకు విలువ కట్టి ప్రజలకు నిత్యావసర వస్తువులు అందిస్తోంది. ఈ గ్రీన్ షాపుల ద్వారా ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత పెంపొందించే ప్రయత్నం చేస్తోంది ఏపీ

# ఏపీ సీఎం చంద్రబాబుపై పోస్టులు.. జగన్ మాజీ సీపీఆర్వో పూడి శ్రీహరి అరెస్టు?



**కుప్పం:** వైసీపీ మీడియా వ్యవహారాల ప్రధాన కార్యదర్శి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీపీఆర్‌వోగా పనిచేసిన పూడి శ్రీహరిని పోలీసులు అరెస్టు చేశారు. సీఎం చంద్రబాబుపై సోషల్‌మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన కేసులో ఆయన్ను కుప్పం పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ సోషల్ మీడియాలో అనుచితంగా పోస్టులు పెట్టారని పూడి శ్రీహరి, అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ కార్యకర్త గుట్టూరు గిరీశ్‌కుమార్ రెడ్డిలపై చిత్తూరు జిల్లా కుప్పం పట్టణానికి చెందిన వినోద్‌కుమార్ మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15వ తేదీన పూడి శ్రీహరిని విజయవాడలో కుప్పం పోలీ సులు అరెస్టు చేయగా.. కుప్పం మెజిస్ట్రేట్ కోర్టు ఆయన జ్యుడిషియల్ రిమాండ్ తిరస్కరి ంచింది. కుప్పం మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. కుప్పం మెజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. దీనిపై పూడి శ్రీహరి సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ ఊరట లభించ లేదు. అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు, హైకోర్టు ఉత్తర్వులపై స్టే సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అక్కడే తేల్చుకోండి.. ఆకివీడు రామాలయం పిల్‌పై ఏపీ హైకోర్టు




**అమరావతి, ఏప్రిల్ 29:** ఆకివీడు రామాలయంపై వేసిన పిల్‌ను ఏపీ హైకోర్టుడిస్పోజ్ చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే హైకోర్టులో మరో బెంచ్ ముందు రిట్ పిటిషన్‌తో పాటు కోర్టుధిక్కరణ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు తెలిపింది. అక్కడే తేల్చుకోవాలని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ పిల్‌ను ముందుగా డిస్మిస్ చేస్తామని హైకోర్టు చెప్పగా.. పిల్ తరఫున హాజరైన న్యాయవాది శ్రవణ్ కుమార్ డిస్పోజ్ చేయాలని అభ్యర్థించారు. దీంతో పిల్‌ను డిస్పోజ్ చేస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ధర్మాసనం ప్రకటించింది.

# మోకిలా నూతన సీఐగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకారం

**- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానన్న సీఐ**

**- పూర్వ సీఐ వీరబాబుకు ఘన వీడ్కోలు యువతకు ప్రత్యేక సందేశం**

**మోకిలా ఏప్రిల్ 29 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి :-** మోకిలా పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్లుతున్న పూర్వ సీఐ వీరబాబును మోకిలా పోలీస్ సిబ్బంది శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు సిబ్బంది




భావోద్వేగానికి గురై బరువెక్కిన గుండెలతో వీడ్కోలు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్ నిర్వహిస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యువతకు ప్రత్యేక సందేశం ఇస్తూ.. యువకులు తమ భవిష్యత్‌పై దృష్టి సారించాలని, మత్తు పదార్థాలు, చెడు అలవాట్లు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చదువు, ఉపాధి, సమాజ సేవలో ముందుండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. మోకిలా పరిధిలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించబోమని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

